క్లుప్తంగా

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు


మాట్లాడుతున్న నిర్వాహకులు

నెల్లూరు(బృందావనం): నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్ స్కూళ్లలో ఆరు నుంచి పదో తరగతి చదువుతున్న 501 మంది విద్యార్థులకు రూ.9.18 లక్షల నగదు ప్రోత్సాహకాలను అందజేయనున్నామని తిరుపతి సిమ్స్ యూనివర్సిటీ వీసీ గంగపట్నం సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ఈ మేరకు సంతపేటలో విలేకరుల సమావేశంలో ఆదివారం ఆయన మాట్లాడారు. పురమందిరంలో కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించనున్నామని, ఒక్కో తరగతిలో ఒక్కో సెక్షన్ నుంచి ముగ్గురికి నగదు పురస్కారాలతో పాటు ప్రశంసపత్రాన్ని అందజేయనున్నామని వెల్లడించారు. నిర్వాహకులు కల్పం రమేష్, ఉద్దండి అమరలింగం, అచ్యుత తిరుమలరాజు, చేజర్ల సుధాకర్‌రావు, జడపల్లి రాజారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వీహెచ్‌పీ ఆవిర్భావ దినోత్సవం



నెల్లూరు(బృందావనం): వీహెచ్‌పీ ఆవిర్భావ దినోత్సవాన్ని పెద్దబజార్‌లోని సంస్థ కార్యాలయం వద్ద ఆదివారం ఘనంగా నిర్వహించారు. నెల్లూరు విభాగ్ కార్యదర్శి మోహన్‌రావు, ఇందుకూరుపేట లలితామహేశ్వరి ఆశ్రమ పీఠాధిపతి రామాయణం మహేష్ స్వామి, జిల్లా అధ్యక్షుడు అప్పల శ్రీధర్, నగరాధ్యక్షుడు గోపీనాథ్, సహ కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బలిజ భవన్ నిర్మాణానికి శంకుస్థాపన




నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): బాలాజీనగర్‌లో బలిజ భవన్ నిర్మాణానికి శంకుస్థాపనను నెల్లూరు నగర ఎమ్మెల్యే డాక్టర్ అనిల్ కుమార్, మాజీ మంత్రి రామచంద్రయ్య ఆదివారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. బాలాజీనగర్‌లో బలిజ భవన్‌ను నిర్మించుకోవాలనే బలిజ సోదరుల కల సాకారం కానుందని చెప్పారు. త్వరితగతిన భవనాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని కాంక్షించారు. కార్యక్రమానికి విచ్చేసిన రామచంద్రయ్యకు కృతజ్ఞతలను తెలియజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ డివిజన్ ఇన్‌చార్జి గణేశం వెంకటేశ్వర్లురెడ్డి, ఏపీ ఆగ్రో డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొణిదెల సుధీర్, నగరపాలక సంస్థ కో–ఆప్షన్ సభ్యుడు చాట్ల నరసింహారావు, పార్టీ నేతలు వందవాసి రంగా, సూరిశెట్టి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా బాలకృష్ణుడి నగరోత్సవం



నెల్లూరు(బృందావనం): బాలాజీనగర్‌లోని పిండిమిల్లు సెంటర్‌లో బాలాజీనగర్ యూత్ అధ్యక్షుడు కొట్టే వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఐదురోజులుగా నిర్వహిస్తున్న కృష్ణాష్టమి ఉట్టి మహోత్సవాలు ఆదివారంతో ముగిశాయి. తాత్కాలికంగా ప్రతిష్టించిన బాలకృష్ణుడి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నగరోత్సవాన్ని నిర్వహించి పవిత్ర పినాకినీ నదిలో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్ హరి, రోటరీ క్లబ్ సభ్యుడు సత్యనారాయణ, రమేష్‌రాజు, జీవన్‌కుమార్, శేఖర్, దుర్గ, శివ, చక్రి, అనిల్, చందు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణస్వామి ముదిరాజ్‌కు నివాళి



నెల్లూరు(వీఆర్సీసెంటర్): ముదిరాజ్ మహాసభ వ్యవస్థాపకుడు, హైదరాబాద్ తొలి మేయర్ కృష్ణస్వామి జయంతిని నగరంలో ఆదివారం నిర్వహించారు. నగరంలోని కిలారి తిరుపతినాయుడు కల్యాణ మండపంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కనకట్ల రఘురామ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని జరిపారు. ఈ సందర్భంగా కృష్ణస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు అనిల్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలు శ్రీనివాస్, సాయిరామ్, గోపాలయ్య, వాసు, శివ, వెంకటరమణయ్య తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లు అందించి..
భరోసా కల్పించి..

- పేదలకు సామాజిక భరోసా
- తెల్లవారుజాము నుంచే పింఛన్ల పంపిణీ
- సర్వేపల్లి నియోజకవర్గానికి కొత్తగా 2,059 మంజూరు
- దరఖాస్తు చేసుకున్న 21 రోజుల్లోనే..
- సుదూర ప్రాంతాల్లో ఉన్నా వెళ్లి నగదు అందజేత

ప్రతి నెలా ఒకటో తేదీ వస్తే చాలు.. వలంటీర్లు తెల్లవారుజాము నుంచే గ్రామాలకు వెళ్లి అవ్వాతాతల్ని, దివ్యాంగులను ఆప్యాయంగా పలకరించి పింఛన్లను అందజేస్తున్నారు. ఎవరైనా ఆస్పత్రుల్లో చికిత్స పొందుతుంటే అక్కడికి వెళ్లి మరీ నగదు ఇచ్చి అండగా నిలుస్తున్న సందర్భాలున్నాయి. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఈ పరిస్థితి లేదు. పెన్షన్ల కోసం రోజుల తరబడి కాళ్లరిగేలా తిరగాల్సి వచ్చేది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో కొత్త వాటిని వేగంగా మంజూరు చేస్తున్నారు.

పొదలకూరు: ప్రతి ఆరునెలలకొక పర్యాయం కొత్త పింఛన్లు మంజూరవుతూనే ఉన్నాయి. సామాజిక భరోసాగా నిలుస్తున్న పింఛన్ల మంజూరులో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రాజకీయ పార్టీలను చూడడం లేదు. సచివాలయంలో దరఖాస్తు చేసుకున్న 21 రోజుల్లో అర్హుడా? కాదా? అనే విషయాన్ని మాత్రమే అధికారులు పరిశీలిస్తున్నారు. అర్హత ఉంటే వెంటనే పింఛన్ పంపిణీ చేస్తున్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పింఛన్ల మంజూరులో ఉదారంగా వ్యవహరిస్తున్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు కూడా దరఖాస్తు చేసుకుని అర్హత ఉంటే పెన్షన్లను పొందుతున్నారు. జిల్లాలో ఇటీవల కొత్తగా 16,212 మంజూరైతే అందులో సర్వేపల్లి నియోజకవర్గానికి 2,059 కేటాయించారు.

సచివాలయాల ద్వారా..

వలంటీర్ల ద్వారా సచివాలయాల్లో దరఖాస్తు చేసుకుంటే చాలు. అర్హత కలిగి ఉంటే 21 రోజుల్లో పింఛన్లను మంజూరు చేస్తున్నారు. ఇందుకోసం ఎవరి చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. ఎవరికీ ఒక్క రూపాయి సమర్పించాల్సిన పనికూడా లేదు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీలు పెత్తనం చేసేవి. వారు దయ చూపితేనే పింఛన్లు మంజూరయ్యేవి. అర్హత ఉన్నా టీడీపీకి చెందిన వారు కాకుంటే మంజూరు చేసేవారు కాదు. అప్పట్లో పెన్షన్ల కోసం ఎదురు చేసిన వారు.. కాళ్లరిగేలా తిరిగిన వారంతా ఇప్పుడు లబ్ధి పొందుతున్నారు. వృద్ధులు, దివ్యాంగులైతే సచివాలయాల వద్దకు కూడా వెళ్లకుండా వలంటీర్ల ద్వారా దరఖాస్తు చేసుకుని నగదును పొందుతున్నారు.


వృద్ధురాలి ఇంటికి వెళ్లి కొత్త పింఛన్ నగదు అందజేస్తున్న మంత్రి కాకాణి (ఫైల్)


పెన్షన్ అందజేస్తున్న వలంటీర్ (ఫైల్)

సర్వేపల్లిలో 40,091 పింఛన్లు

సర్వేపల్లి నియోజకవర్గంలో కొత్త పింఛన్లతో కలిపి 40,091 వివిధ రకాల పింఛన్లను అందజేస్తున్నారు. ఇందుకోసం నెలకు రూ.13 కోట్లు, సంవత్సరానికి రూ.156 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. గత ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో 29,648 పింఛన్లను మాత్రమే అందజేసేవారు. 30 వేలకు మించకూడదని నిబంధన అమలు చేయడంతో కొత్త వాటిని మంజూరు చేసింది లేదు. గతం, ఇప్పటితో పోల్చి చూస్తే 50 శాతం పింఛన్లు పెరిగినట్టుగా అధికారులు వెల్లడిస్తున్నారు. టీడీపీ ప్రభుత్వంలో పింఛన్ల కోసం నియోజకవర్గంలో ఏడాదికి కేవలం రూ.36 కోట్లు మాత్రమే కేటాయించేవారు. అంటే నెలకు సర్వేపల్లిలోని ఐదు మండలాలకు రూ.3 కోట్లు పింఛన్ల కోసం అందజేయగా ఇప్పుడు ఒక్క పొదలకూరు మండలంలోనే నెలకు రూ.3 కోట్లను పింఛన్ల రూపంలో వెచ్చిస్తున్నారు.

కొత్తగా మంజూరైన పెన్షన్లు	
పొదలకూరు మండలం	: 448
ముత్తుకూరు మండలం	: 352
తోటపల్లిగూడూరు మండలం	: 433
మనుబోలు మండలం	: 358
వెంకటాచలం మండలం	: 468

నియోజకవర్గంలో మొత్తం పింఛన్లు ఇలా.. (కొత్తవి కూడా కలిపి)
పొదలకూరు మండలం : 10,379
ముత్తుకూరు మండలం : 7,692
మనుబోలు మండలం : 5,953
తోటపల్లిగూడూరు మండలం : 8,118
వెంకటాచలం మండలం : 7,949

వెంకటాచలంలో మంత్రి కాకాణి పర్యటన నేడు

వెంకటాచలం: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సోమవారం వెంకటాచలంలో పర్యటిస్తారని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మందల వెంకటశేషయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు వెంకటాచలం పంచాయతీలోని వడ్డిపాళెంలో నిర్మించిన శ్మశానవాటిక ప్రహరీ, సీసీ డ్రెయిన్లను ప్రారంభిస్తారన్నారు. అనంతరం వెంకటాచలంలో జరిగే సభలో పాల్గొంటారని తెలిపారు.

పోషక విలువలున్న ఆహారం తీసుకోవాలి


సూచనలిస్తున్న ఆర్పీ

కొడవలూరు: పోషక విలువలున్న ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరంగా ఉండవచ్చని ఆర్పీ మణెమ్మ సూచించారు. మండలంలోని యల్లాయపాళెంలో సంఘ బంధ సభ్యులకు ఆహారం, ఆరోగ్యం, పారిశుద్ధ్యం అంశాలపై ఆదివారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెరటి తోటలను పెంచుకోవడం ద్వారా పోషక విలువలున్న ఆకుకూరలు తీసుకోవచ్చన్నారు. కిశోర బాలికలు, మహిళలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా అనేక అనారోగ్య సమస్యలు దూరమవుతాయన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆర్పీ శ్రీలక్ష్మి, సీసీ శ్రీదేవి, వీఓఏలు తాజ్, సుజని, నీరజ, సంఘ బంధం అధ్యక్షురాలు సుశీల పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి


బహుమతులు అందజేసిన రజత్‌కుమార్‌రెడ్డి, నాయకులు

కోవూరు: యువత క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు నల్లపరెడ్డి రజత్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. కోవూరులో వారంతోజులుగా జరుగుతున్న అట్లూరి సుబ్రహ్మణ్యం మెమోరియల్ క్రికెట్ పోటీలు ఆదివారం ముగిశాయి. బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో రజత్‌కుమార్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. క్రికెట్ పోటీల్లో యువత ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు. క్రీడలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో డీఏబీ చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి, మండల కన్వీనర్ సుబ్బారెడ్డి, నాయకులు ప్రసాద్, చిరంజీవి, రవి, అనూప్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామిరెడ్డికి మంత్రి పరామర్శ



ముత్తుకూరు: కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కొడవలూరు రామిరెడ్డిని మండంలోని పిడతాపోలూరులో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. పార్టీ కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్‌రెడ్డితో కలిసి రామిరెడ్డి నివాసానికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రామిరెడ్డి తనయుడు చంద్రమోహన్‌రెడ్డితో మాట్లాడారు. మంత్రి స్థానిక నాయకులున్నారు.

శ్రీవాణి ట్రస్ట్ ద్వారా ఆలయాల నిర్మాణం


శిలాఫలకాన్ని ఆవిష్కరించిన మంత్రి కాకాణి, చిత్రంలో నాయకులు

- మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వెల్లడి

ముత్తుకూరు: సర్వేపల్లి ప్రజలకు మౌలిక సదుపాయాల్పించడంతోపాటు ప్రజల్లో ఆధ్యాత్మిక భావన పెంచేందుకు టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ ద్వారా రూ.కోట్లు వ్యయం చేసి ఆలయాల నిర్మాణం చేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. మండలంలోని దువ్వూరువారిపాళెంలో సీతారామ లక్ష్మణ హనుమన్ సమేత కోదండ రామస్వామి ఆలయంలో ఆదివారం విగ్రహాల ప్రతిష్ట, విమాన శిఖర పునఃప్రతిష్టలు నేత్రపర్వంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మహాకుంభాభిషేక మహోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాకాణి మాట్లాడారు. శ్రీరాముడి కరుణాకటాక్షాలు రాష్ట్ర రైతాంగంపై ఉండాలని కోరుకున్నారు. ప్రజల సంక్షేమాన్ని ఆకాంక్షించే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై సీతారాముల ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు దువ్వూరు చంద్రశేఖర్‌రెడ్డి, దువ్వూరు విజయభాస్కర్‌రెడ్డి, పోచారెడ్డి చెంగారెడ్డి తదితరులతోపాటు మండల నాయకులు పాల్గొన్నారు.

పిడతాపోలూరులో..

పిడతాపోలూరు పంచాయతీలోని వడ్డిపాళెంలో టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ ద్వారా రూ.10 లక్షలతో నిర్మించ తలపట్టిన వెంకటేశ్వరస్వామి ఆలయానికి మంత్రి కాకాణి భూమిపూజ చేశారు. ఈ వేడుకల్లో మండల ఉపాధ్యక్షుడు పోలిరెడ్డి చిన్నపరెడ్డి, విజయగోపాలరెడ్డి పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి నగదు విరాళం


దాతలకు అమ్మవారి చిత్రపటాన్ని అందజేస్తున్న దృశ్యం

బుచ్చిరెడ్డిపాళెం: మండలంలోని జొన్నవాడలో వెలసిన మల్లికార్జున స్వామి సమేత కామాక్షితాయి అమ్మవారి ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి దాతలు ఆదివారం నగదును విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు మాట్లాడుతూ హైదరాబాద్‌కు చెందిన దుష్యంత్‌రెడ్డి – మేఘన దంపతులు, వారి కుమారుడు సాకేత్‌రెడ్డి రూ.13,500లను విరాళంగా ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దాతలకు అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఈఓ గిరికృష్ణ పాల్గొన్నారు.

అత్త తిడుతోందని..

- వివాహిత అదృశ్యం

బుచ్చిరెడ్డిపాళెం: అత్త తిడుతోందని మనస్తాపానికి గురైన వల్లూరు హేమలత అనే వివాహిత ఇంటి నుంచి వెళ్లిపోయిన ఘటన మండలంలోని కాగులపాడులో శనివారం జరిగింది. దీనిపై ఆదివారం బుచ్చిరెడ్డిపాళెం పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై వీరప్రతాప్ కథనం మేరకు.. కాగులపాడుకు చెందిన వల్లూరు అనిల్‌తో హేమలతకు వివాహం జరిగింది. వారికి ఇద్దరు పిల్లలున్నారు. కొంతకాలంగా హేమలతను అత్త పుష్పమ్మ కారణం లేకుండా తిడుతోందని చెబుతున్నారు. దీంతో ఆమె శనివారం మధ్యాహ్నం ఇంటి నుంచి వెళ్లిపోయింది. ఈ విషయం తెలుసుకున్న అనిల్ భార్య కోసం గాలించినా ఫలితం లేకుండాపోయింది. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేశారు.

మర్రిపల్లిలో అంకమ్మతల్లి జాతర


అమ్మవారి గ్రామోత్సవం

పొదలకూరు: మండలంలోని మర్రిపల్లి గ్రామంలో అంకమ్మతల్లి జాతరను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఐదేళ్లకు ఒకసారి వచ్చే జాతరను గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో చేసుకుంటారు. శనివారం రాత్రి కలశస్థాపన, అమ్మవారి గ్రామోత్సవం, అగ్నిగుండ ప్రవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుద్దీపాలంకరణ, బాణసంచా, తీన్మార్ వాయిద్యాలతో ఉత్సాహంగా జాతను జరిపారు. ఆదివారం బంధువులు, స్నేహితులను ఆహ్వానించి విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెండురోజుల పాటు జాతర నిర్వహించడంతో చుట్టుపక్కల ఊర్ల వారు మర్రిపల్లికు చేరుకోవడంతో సందడిగా మారింది.

షార్ విశ్రాంత ఉద్యోగులకు సత్కారం



నెల్లూరు రూరల్: పొదలకూరు రోడ్డులోని జెడ్పీ హైస్కూల్ ఆవరణలో షార్ విశ్రాంత ఉద్యోగులను జెడ్పీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సత్కరించారు. శేషయ్య, మోహన్‌రావు, రత్నం, హుస్సేన్‌ను సన్మానించారు. వాకర్స్ డిప్యూటీ గవర్నర్ మెట్టు సుధాకర్‌రెడ్డి, ప్రసాద్, ఖాజామస్తాన్, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన కృష్ణాష్టమి వేడుకలు


బుచ్చిరెడ్డిపాళెం: శ్రీకృష్ణుడి ఊరేగింపు


బుచ్చిరెడ్డిపాళెం: ప్రత్యేక పూజల్లో పాల్గొన్న నాయకులు

బుచ్చిరెడ్డిపాళెం: బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయతీ గిరిజా హాల్ ఆవరణలో ఐదురోజులుగా జరుగుతున్న కృష్ణాష్టమి వేడుకలు ఆదివారంతో ముగిశాయి. తొలుత శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించి ఊరేగించారు. స్వామి దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు. పలువురికి భగవద్గీతలను అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు సూరా శ్రీనివాసులురెడ్డి, నాయకులు చరమణ సురేష్, చిన్న అల్లాభక్షు, ఇలియాజ్, నగర పంచాయతీ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్సై వీరప్రతాప్, త్రైత సిద్ధాంతం ప్రభోద సేవా సమితి జిల్లా అధ్యక్షుడు సుర మౌళి, కార్యనిర్వాహకుడు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గ్రామోత్సవం

ఇందుకూరుపేట: మండలంలోని మైపాడు శ్రీకృష్ణాలయంలో జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామికి గ్రామోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఇస్కాన్ సిటీ వారిచే నిర్వహించిన హరినామ నగర సంకీర్తన ఆకట్టుకుంది. భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. అన్నదానం చేశారు. దీనికి నారపరెడ్డి వెంకటకృష్ణారెడ్డి ఉభయకర్తగా వ్యవహరించారు.

కష్టకాలంలో అండగా నిలుస్తాం


ఆర్థిక సాయం చేస్తున్న వీవర్స్ అసోసియేషన్ నాయకులు

వెంకటాచలం: ఆపదలో ఉన్న చేనేత కుటుంబాలకు కష్టకాలంలో అండగా నిలుస్తామని వీవర్స్ అసోసియేషన్ నాయకులు తెలిపారు. మండలంలోని కురిచెర్లపాడు వీవర్స్ కాలనీలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న కవర్తపు ఆనందరావుకు వీవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.50 వేలు నగదు, రెండు బస్తాల బియ్యం ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఇబ్బందుల్లో ఉండే వీవర్స్ కుటుంబాలకు అసోసియేషన్ తరఫున సాయం చేసేందుకు చొరవ చూపుతామన్నారు. కార్యక్రమంలో ఆ అసోసియేషన్ శేషయ్య, వెంకటరమణయ్య, కామాక్షయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల అధికారులతో సమావేశం

నెల్లూరు సిటీ: ఎన్నికల విధుల్లో ఉండే అధికారులతో సమావేశాన్ని కమిషనర్ వికాస్ మర్మత్ ఆదివారం నిర్వహించారు. నెల్లూరు సిటీ నియోజకవర్గంలో తప్పుల్లేని ఓటర్ల జాబితా తయారీపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డబుల్ ఎంట్రీలు, మరణించిన వారు, తదితర ఫిర్యాదులకు సంబంధించిన పూర్తి డేటాను పోలింగ్ బూత్ అధికారులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఒకే ఇంట్లో పది మందికిపైగా ఓటర్లు ఉన్నా, ఇంటి నంబర్ 0గా నమోదై ఉంటే జాబితాపై విచారణ జరిపి నివేదికలను అధికారులకు సమర్పించాలని చెప్పారు. పారదర్శకమైన ఓటర్ల జాబితా తయారీకి అన్ని పార్టీలు సహకరించాలని కోరారు. ఏఈఆర్వోలు దేవీకుమారి, నిర్మలానందబాబా, శ్రీనివాసులు, ధనంజయరెడ్డి, దశయ్య, మాధవి తదితరులు పాల్గొన్నారు.

సింహపురిలో ఓనం సంబరాలు




జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అమరావతి కృష్ణారెడ్డి

నెల్లూరు(బృందావనం): నగరంలోని పురమందిరంలో ఓనం సంబరాలను మలయాళీస్ వెల్ఫేర్ అసోసియేషన్స్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన 25 కళా సంఘాల అధ్యక్షుడు అమరావతి కృష్ణారెడ్డి మాట్లాడారు. కులమతాలకతీతంగా జిల్లాలోని సుమారు మూడువేలకు మందికిపైగా మలయాళీయులు 20 ఏళ్లుగా ఓనం వేడుకలను జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. నారాయణ మెడికల్ కాలేజీ ప్రొఫెసర్ డాక్టర్ బిజూ రవీంద్రన్, ఆలిండియా మలయాళీస్ వెల్ఫేర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ నందకుమార్, రాష్ట్ర కార్యదర్శి చాచప్పన్, జిల్లా అధ్యక్షుడు గోపీ, చైర్మన్ మురుగన్, కార్యదర్శి థామస్, కోశాధికారి మధు పుళియత్, మాజీ కార్యదర్శి శివరామన్, కురియకోస్, జస్సు, వర్గీస్ పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ మలయాళీయులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. జిల్లాలో పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు జ్యోతి శ్రీధర్ సహకారంతో ప్రోత్సాహక నగదు బహుమతులను అందజేశారు. జిల్లాలో వివిధ రంగాల్లో ప్రసిద్ధులైన తొమ్మిది మంది సీనియర్ సిటిజన్లను సత్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి జ్ఞాపికలను అందజేశారు.